# Konda Kona Chorasu Paade Lyrics

Song by Ananya Bhat | Garividi Lakshmi | Telugu

---

కొండ కోన కోరస్ పాడే
ఊరు వాడ గుంపులు గూడే
సత్తెనమ్మ కాడ విన్నా
కొత్త పాట పాడనా

నిప్పు నీరు డప్పై మోగే
గాలి ధూళి తాళం వేసే
పెద్ద పెద్ద గమకాలుండని
మట్టి పాటే పాడనా

దేవుడమ్మకు వినబడకుండా
చెట్లెక్కి పుట్టల నెక్కి
దేశమంతా పరవశమయ్యే
పాట పాడనా పల్లె పాట పాడనా

కొమ్మల్లోకూసే కోయిల
నాలాగా మారి
గుమ్మంలోకూసుండే ఇలా
గుడిలోన మోగే గంటలే
స్వరజతులై నాలో
ఉప్పొంగే పాటే వరదలా

ఆటేగా పాటేగా
అన్నీ తనతోపాటేగా
కదిలితే కమ్మని రాగాలు
పలకడము తనకలవాటేగా

గలగల పారే నదినాదముల
మిలమిల వెన్నెల వెలుగేదముల
వెదురు కొమ్మలే వేణువులవగా
రెప్పల చప్పుడే తాళం వేయగా
పశుపక్షాదులు ప్రేక్షకులవగా
కనిపించని కమలక్షరమియగా
ఆమల అలికిడి శబ్దమొలయగా
ఆమని పలుకుల అమృతమై
పొద్దున్నే లేచి పొద్దల్లే మెరిసి
అడుగేసినాది ఇటు వైపు సూడు సూడు

పట్టు పావడ కట్టి పచ్చని పొలమున పరుగెడుతుందమ్మ
ఈ పాటల చిలకమ్మ

వాగున నాగే నీరు చేసే హోరు

శబ్దంలా మోగే
గమకాల పాటమ్మ

కొండ కోన కోరస్ పాడే
ఊరు వాడ గుంపులు గూడే
సత్తెనమ్మ కూడ విన్నా
కొత్త పాట పాడనా

అన్నం నీళ్లే అక్కరలేదు
అన్నీ నాకు పాటంట

నా పాటతోనే ఆ సూర్యుడు కూడా
మేలుకొని కదిలెనంట

గురువే నేడుగ నా పా స లు
ఎలా అబ్బెనో ఒమ్మోడికి
చెరువులో చేపలు పశుపక్షులు
పరవశించు ఆ గానముకి

ఏ మూలన పాటలు వినపడినా
పరిగెడతది పాదం ఉన్నఫలం
ఎద నిండా పాటిని నింపుకుని
పురివిప్పుతుంది నా మధురగళం

ఏ వేడుకైనా వేదికైనా
వెంటనే గొంతున పాటూరేనా
ప్రాణంతో ఉన్నానని తెలిపే
పరికరం ఒకటే నాకు పాట
గుంపును చూస్తే ఆగదు కాలు
ఇంపుగా పాటతో ఇలనర్తనాలు
ఎడగంటే నాకు రిథమ్ అంటూ
ప్రకృతిలో ప్రతిధ్వని వింటూ
నాతో పాటే పెరిగింది పాట
ఎటు చేర్చుతుందో ఏమోనను ఈ బాటే

కిలకిల నవ్వున కూడా గజలో విజిలో వినిపించును చూడు
ఈ పాటల ఊటమ్మ

మిలమిల మిణుగురులాగ నలుగురిలోను మెరిసెనోయమ్మ
ఈ పాటల పూవమ్మ

కొమ్మల్లో కూసే కోయిల
నాలాగా మారి
గుమ్మంలో కూసుండే ఇలా
గుడిలోన మోగే గంటలే
స్వరజతులై నాలో
ఉప్పొంగే పాటే వరదలా